కొడంగల్, సెప్టెంబర్ 6 : శ్రీ వరహాస్వామి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవా ల ఆవరణలో వెలసిన వరాహాస్వామికి అర్చ కులు శుక్రవారం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వరహాస్వామి విగ్రహానికి పంచామృతాలతో పాటు పరిమళ ద్రవ్యా ల తో అభిషేకం నిర్వహించారు.

తుల్జా భవానీ మాత ఆలయంలో
హుండీ చోరీ

ధారూరు, సెప్టెంబర్ 6: ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం తుల్జా భవానీ మాత ఆలయంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. శుక్రవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ధారూరు మండల పరి ధిలోని నాగారం గ్రామంలో గ్రామ దేవత తుల్జా భవానీ మాత ఆలయంలో దుండ గులు హుండీని ఇనుపరాడ్డుతో పగుల గొట్టి అందులో ఉన్న నగదును దోచుకే ళ్లారు. ఆలయంలో సీసీ కెమెరాలు ఉన్నా అవి పనిచేయడం లేదని తెలిపారు. ఈ విష యంపై ధారూరు పోలీసులకు ఫిర్యా దు చేసినట్లు స్థానికులు తెలిపారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.

యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.

వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony
Near Kamineni Hospital, LB Nagar
Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16 K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640258899 / 9640468899.
NT-331758-All

CHANGE OF NAME
★I, GOLUSULA BIMAIAH, S/o. Golusula Krishnaiah, R/o. 1-16, Mukthaguda (V), Shabad (M), R.R. Dist., T.S. My Name wrongly Recorded in My Driving Licence as G.NARAYANA instead My Correct Name is GOLUSULA BIMAIAH.
NT-335153

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.
NT-332617

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం..
పర్యావరణాన్ని కాపాడుదాం..

పరిగి: మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి-ఉమాదేవి దంపతులు

కొడంగల్ :మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

పరిగి, సెప్టెంబర్ 6 : మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణానికి మేలు చేద్దామని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం పరిగిలో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి-ఉమాదేవి దంపతులు మట్టి వినాయక విగ్రహాలను పలువురికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుపై ప్రజల్లో మరింత చైతన్య వంతం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సైతం మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల సిద్ధాంతి పార్థసారథి, దోమ రామ చంద్రయ్య, మాజీ జడ్పీటీసీ ఎస్పీ బాబయ్య, నాయకులు లాల్‌కృష్ణప్రసాద్, ఎర్రగడ్డపల్లి కృష్ణ, పాలాది శ్రీనివాస్‌గుప్తా, సిద్ధాంతి అభిరాం, చిన్న నర్సింహులు పాల్గొన్నారు.

కొడంగల్: మట్టి వినాయకుడిని పూజించడం సర్వశ్రేష్ఠమని, పర్యావరణాన్ని కూడా కాపాడు కోవ్చని కొడంగల్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మురారివాశిష్ట తెలిపారు. శుక్రవారం మహా దేవుని ఆలయంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో మున్సిల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు శివకుమార్, మాజీ జడ్పీటీసీ భాస్కర్‌తో పాటు లయన్స్‌క్లబ్ సభ్యులు జయతీర్థాచారి, రాజేందర్, భీమరాజు పాల్గొన్నారు.

పంటలపై జాగ్రత్తలు తీసుకోవాలి
- వికారాబాద్ డివిజన్ వ్యవసాయశాఖ అధికారిణి స్వరూప

గురుదోట్ల గ్రామ రైతు పెసర పంటను పరిశీలిస్తున్న అధికారులు

ధారూరు, సెప్టెంబర్ 6: రైతులు పంటలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ డివి జన్ వ్యవసాయశాఖ అధికారిణి స్వరూప అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గురుదోట్ల గ్రామ రైతు సాగు చేసుకున్న పెసర పంటను ఏఈవోలు సంజువ్ రాథోడ్, మల్లేశంలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక వర్షాలకు పత్తి పంటలో నీరు నిల్వ ఉండకుండా కాలువల ద్వారా బయటకు పంపించాలన్నారు.అధిక నీరు వల్ల పత్తి మొక్కలకు తెగులు సోకడానికి అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. దీని నివారణకు కాఫర్ ఆక్సిక్లోరైడ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పత్తి పంట మొదళ్ల దగ్గర పోయాలని సూచిం చారు. పంట ఎదుగుదలను పెంచడానికి వర్షం తగ్గిన వెంటనే 25 కిలోగ్రాముల యూరియా 10 కిలో గ్రాముల పోటాష్ ఎరువును మొక్కకు ఐదు సెంటీ మీటర్ల దూరంలో వేసుకోవాలని తెలిపారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఏఈవోకు వినతిపత్రం అందజేస్తున్న అన్నారం గ్రామ రైతులు

కొడంగల్, సెప్టెంబర్ 6: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం వాటిల్లిందని, పంట నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండలంలోని అన్నారం గ్రామ రైతులు ఏఈవో దేవేందర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ప్రహ్లాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో పత్తి, మినుప పంటలు తీవ్ర నష్టానికి గురై నట్లు తెలిపారు. వేలాదిగా పెట్టుబడి పెట్టిన పేద రైతులు పంట నష్టంపై తీవ్రంగా ఆందోళన చెందు తున్నారని, పంటలను పరిశీలించి నష్టం వాటిల్లిన రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ పద్ధతిలో బోధన చేయాలి

కులకచర్ల, (చౌడాపూర్), సెప్టెంబర్ 6 : ప్రతి విద్యార్థికీ ఎఫ్ఎల్ఎన్ పద్ధతిలో బోధించాలని నోడల్ అధికారి రాంచందర్, సీఆర్పీ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మం డల పరిధిలోని బావ్‌సింగ్‌తండా, కొత్తపల్లితండా, లింగన్నపల్లి గ్రామాల్లోని పాఠశాలలను వారు పరిశీలించారు. విద్యార్థులకు ముఖ్యంగా చదువడం, రాయడం నేర్పించాలన్నారు. పదాలను గుర్తుపట్టేందుకు వివిధ కృత్యాలను నిర్వహించి పిల్లలకు మరిచి పోకుండా ఉండేలా చూడాలన్నారు. వెనుకబడి ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాల న్నారు. చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్రను నిర్వహించా లన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

బంట్వారం: సన్మానం పొందిన ఉపాధ్యాయులతో ఎంపీడీవో రాములు

బంట్వారం, సెప్టెంబర్ 6: ప్రతి ఉపాధ్యా యుడు ఓ మంచి లక్ష్యంతో పని చేయాలని ఎంపీడీవో రాములు పేర్కొన్నారు. శుక్ర వారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతటి ఉన్నత పదవులు చేప ట్టినా, ఎలాంటి ఎత్తుకు ఎదిగినా ఓ ఉపాధ్యా యుని పాత్రనే కీలకమన్నారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు తరాలి రాఘవేందర్, కె.ప్రవంతి, ఉమామ హేశ్వరి, జిలకర అనూష, దివ్యకుమారి, పీ సంధ్యా, వెల్దండి సంకీర్తన, ఎండీ ఖాజాలతో పాటు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు బి. కొండయ్యలను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఎంఈవో చంద్రప్ప, ఎంపీవో నాగ రాజ్, ఉపాధ్యాయ సంఘాల నాయక్షులు నా యకులు మహేందర్‌రెడ్డి, వెంకటేశ్, ప్రకాశ్, రాఘవేందర్, మండల నోడల్ అధికారి వెం కటరావు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ మండలంలో..

వికారాబాద్, సెప్టెంబర్ 6 : మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్ర మాన్ని శుక్రవారం అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈ వో సుధీర్ హాజరయ్యారు.

కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనా రాయణ, ఎంపీడీవో వినయ్‌కుమార్, ఎంఈవో బాబు సింగ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజ శేఖర్ మం డల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా కె.బసప్ప జైదుపల్లి, ల క్ష్మమ్మ వెంకటాపూర్ తండా, షాజియా జహీ ర్ ఆలంపల్లి, ఎస్ లక్ష్మణ్, లక్ష్మీ దుర్గ సిద్దు లూరు, ఎండీ అలిముద్దీన్ గొట్టిముక్కుల, బి సరిత గరీబ్‌నగర్, బి. ప్రమీల రామయ్య గూడా, జి తులసి బురాన్ పల్లి, నర్సమ్మ గరీ బ్‌నగర్, కె రేఖ, వి రాజారావు, భాస్కర రావు కొటాలగూడ తండా, కిరణ్‌కుమార్ కొటాలగూడ, సంతోష్‌కుమార్ తదితరులను సన్మానించారు.

కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్, తపస్ యూనియన్, టీఎస్‌యూటీఎఫ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

పరిగి, సెప్టెంబర్ 6: పరిగి మున్సిపాలిటీతోపాటు మండలంలోని గ్రామాల్లో గణేశ్ మండపాల వద్ద ఉత్సవ కమిటీ వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పరిగి సీఐ శ్రీనివాస్ సూ చించారు. ఎస్సీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినాయకచవితి నుంచి నిమజ్జనం అయ్యే వరకు రాత్రి సమయంలో మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు ఉండాలని చెప్పారు. సింగిల్ ఎలక్ట్రిక్ వైర్లను జాయిం ట్ లేకుండా విద్యుత్ ఏఈ సూచన మేరకు వారి సమక్షంలోనే ఉపయోగించాలన్నారు. అధిక వర్షాలు కురుస్తున్నందున మండపంలో వర్షం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ధారూరు, సెప్టెంబర్ 6: మండల కేం ద్రంలోని పశువైద్య అసుపత్రిని జిల్లా పశు వైద్యాధికారి పూర్ణచందర్ రావు శుక్ర వారం సందర్శించి రికార్డులు పరి శీలిం చారు. పశువులకు సీజనల్‌లో వ్యాపించే వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్య క్రమంలో పశువైద్యాధికారి శ్వేత ఉన్నారు.

మూడు ఫోన్ల రికవరీ..బాధితులకు అప్పగింత

పరిగి, సెప్టెంబర్ 6 : ఇటీవల పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను పరిగి పోలీసులు సీఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేశారు. పరిగి ప్రాంతానికి చెందిన శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, రాం ప్రకాశ్‌లు తమ ఫోన్‌లు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు సీఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌లు రికవరీ చేసి శుక్రవారం వాటిని స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్ ఫోన్‌ల యజమానులకు అందజేశారు.

తాండూరు అభివృద్ధికి కార్యాచరణ
- వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



మురుగు కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, సెప్టెంబర్ 6: తాండూరు మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో శుక్రవారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి స్థానిక నేతలు, అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీల్లో ప్రజలకు నేరుగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని వార్డుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు వెల్లడించారు. యుద్ధప్రాతి పాదికన నిధులు విడుదల చేసి పార్టీలకు అతీతంగా వార్డులను అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం తప్ప కక్షపూరితంగా వ్యవహరించమని తెలిపారు. తాండూరు అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

ఇప్పాయిపల్లి కొత్త చెరువుకు గండి
- యుద్ధప్రాతిపదికన గండిని పూడ్చిన గ్రామస్తులు

గండిని పూడుస్తున్న గ్రామస్తులు, పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఏఈ సిద్ధార్థ్

కులకచర్ల, సెప్టెంబర్ 6: మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామ సమీపంలో ఉన్న కొత్త చెరువుకు గండి పడింది. గమనించిన రైతులు, గ్రామస్తులు శుక్రవారం యుద్ధప్రాతిపదికన గండిని పూడ్చివేశారు. జేసీబీ సహాయంతో గండి పూడ్చి నీరు వెళ్లకుండా అడ్డుకట్టవేశారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ ఏఈ సిద్ధార్థ్ అక్కడికి చేరుకొని పనులను పరిశీలించారు. చెరువుకు గండి పూడ్చివేసిన గ్రామస్తులను, రైతులను అభినందించారు.

రుణమాఫీకి అర్హత ఉన్న వారి నిర్ధారణ

చెల్లాపూర్‌లో సర్వే చేస్తున్న మండల వ్యవసాయాధికారి వీరస్వామి

కులకచర్ల, సెప్టెంబర్ 6 : రుణమాఫీకి అర్హత ఉన్న రైతులను నిర్ధారణ చేస్తున్నట్లు కులకచర్ల మండల వ్యవసాయాధికారి వీరస్వామి తెలి పారు. శుక్రవారం మండల పరిధిలోని ఘనా పూర్, సాల్వీడ్, చెల్లాపూర్ గ్రామాల్లో రుణ మాఫీ కాని రైతుల నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వివిధ కారణాల వలన రుణమాఫీ కాని రైతుల వివరాలను, వారి గ్రామాలకు వెళ్లి నిర్ధారణ చేసి యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలి పారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన రుణమాఫీ కాని రైతుల వివరాల ప్రకారం గ్రామంలో వారిని పిలిచి వివరాలు తెలుసుకుం టున్నట్లు తెలిపారు. ఆ యా గ్రామాల రైతులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు

లారీ, డీసీఎం ఢీకొని క్లీనర్ మృతి

పరిగి, సెప్టెంబర్ 6 :ఎదురెదు రుగా వస్తున్న లారీ, డీసీఎం ఢీకొనగా క్లీనర్ మృతిచెందిన ఘటన పరిగి మండలం చిట్యాల్ గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలి పిన వివరాల ప్రకారం షాద్‌న గర్ నుంచి పరిగి వైపు బియ్యం లోడ్‌తో వస్తున్న డీసీఎం, పరిగి నుంచి షాద్‌నగర్ వైపు వెళ్తున్న లారీ చిట్యాల్ గ్రామ సమీ పంలో శుక్రవారం రాత్రి 8.30 గంటల సమయంలోజరిగింది. ఈ సంఘటనలో డీసీఎం క్లీనర్ రవి తీవ్ర గాయాలవగా చికిత్స నిమిత్తం తరలించగా మృతిచెం దారు. ఈ మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో ప్రవీణ

బంట్వారం (కోట్‌పల్లి), సెప్టెంబర్ 6: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సీడీపీవో ప్రవీణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి తల్లీ తాను, తన బిడ్డ ఆరోగ్యం కొరకు మంచి పోషకాహా రాన్ని తీసుకోవాలన్నారు. ఇందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందన్నారు. పండ్లు, కూరగాయలు, కోడి గుడ్లు తీసుకోవడంతో పోషకలోపం నివారించ వచ్చన్నారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి శివశంకర్, సూపర్‌వైజర్ ధనలక్ష్మి, వైద్య , అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.